SAKSHI 11 AUG 2020

## టూరిజం బోట్ల కొనుగోళ్లపై సీబీఐ విచారణకు ఆదేశం

యానాం: పుదుచ్చేరిలో టూరిజం శాఖ అధ్వర్యంలో పుదుచ్చేరిలోని చిన్నంబారు నుంచి పారడైజ్ బీచ్ వరకూ బోట్లు నిర్వహిస్తున్న నేపథ్యంలో గత 5 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన వీటిపై ఆరోపణలు రావడంతో ఎల్జీ కిరణ్‌బేడీ సోమవారం సీబీఐ విచారణకు ఆదేశించారు. ఎన్ఆర్ కాంగ్రెస్ హయాంలో రూ.2 కోట్లుతో లగ్జరీబోట్లను కొనుగోలు చేశారు. అయితే బోట్లు తరచూ మరమ్మతులకు గురువుతున్నాయని ఎల్జీకి ఫిర్యాదులు వెళ్లడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

## తాత్కాలిక టీచర్ల రెగ్యులరైజేషన్‌కు ప్రతిపాదన

యానాం: పుదుచ్చేరి విద్యాశాఖలో గత కొద్ది సంవత్సరాలుగా టెంపరరీ బేసిస్‌పై పనిచేస్తున్న 805 మంది టీచర్ల సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని పాఠశాల విద్యాశాఖ ప్రతిపాదించింది. ఈ మేరకు సంబంధిత వివరాలను ఆగస్టు 15లోపు ఇవ్వాలని డీడీ అడ్మినిస్ట్రేటర్ జయరాజ్ ఆదేశించారు. యానాంలో సుమారు 20 మంది తాత్కాలిక టీచర్లు ఈ నిర్ణయం ద్వారా రెగ్యులర్ కానున్నారు.

## ట్రూనాట్ మెషీన్‌తో పరీక్షలు వేగవంతం

యానాం: కరోనా నిర్ధారణకు ట్రూనాట్ టెస్టింగ్ మెషీన్ త్వరలో వస్తుండటంతో యానాంలో కోవిడ్-19 శాంపిల్ పరీక్షలు వేగవంతం కానున్నాయని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు శాంపిల్స్‌ను కాకినాడ పంపాల్సి వచ్చేదని దీంతో ఫలితాలు ఆలస్యమయ్యేవని అన్నారు. ట్రూనాట్ మెషీన్ అందుబాటులోకి వస్తే గంటల వ్యవధిలోనే ఫలితం వస్తుందని సంబంధిత రోగులను త్వరితగతిన ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించడానికి వీలుపడుతుందన్నారు.

## యానాంలో రెండో రోజూ కొనసాగిన కర్ఫ్యూ

యానాం: నియోజకవర్గంలో పాజిటివ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా అధికార యంత్రాంగం మూడు రోజుల పాటు కర్ఫ్యూ విధించింది. ఈ నేపథ్యంలో సోమవారం రెండో రోజు సైతం వాణిజ్య సముదాయాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంక్‌లు మూసివేశారు. సరిహద్దుల వద్ద చెక్‌పోస్టుల్లో పోలీస్ సిబ్బంది బయట వ్యక్తులను, వాహనాలను పట్టణంలోకి అనుమతించలేదు. యానాం ఎస్పీ భక్తవత్సలం, సీఐ గూటం శివగణేష్, ఎస్సైలు రాము, కట్టా సుబ్బరాజు, బడుగు కనకారావు ఆధ్వర్యంలో విస్తృత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నివాసాల నుంచి అవసరమైతే తప్ప ఎవరిని బయటకు వెళ్లనీయలేదు. అనుమతి లేకుండా తిరుగుతున్న వాహనాలను నిలుపుదల చేసి ఫైన్ విధించారు. మంగళవారం సైతం కర్ఫ్యూ కొనసాగనుంది.

## సారా బట్టీలపై దాడులు

యానాం: గోదావరి లంకల్లో సారా బట్టీలపై యానాం ఎస్పీ భక్తవత్సలం ఆదేశాల మేరకు పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా యానాం-భైరవపాలెం సరిహద్దుల్లోని లంకల్లో సారా తయారీకి నిల్వవుంచిన 6 వేల లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఎస్సై శేరు నూకరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టెలీమెడిసిన్ సేవలు

యానాం: కోవిడ్-19 కేసులు పెరుగుతున్న దృష్ట్యా ఐసోలేషన్, హోం ఐసోలేషన్ బాధితులకు అనుభవజ్ఞులైన వైద్యులతో టెలీమెడిసిన్ సేవలు అందిస్తున్నట్లు డైరక్టరేట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. యానాంకు సంబంధించి డాక్టర్ పృథ్వీ 8328423495, డాక్టర్ టి.రవిశంకర్ 8500471316కు చేయాలన్నారు.

## నూతన ట్రాన్స్‌ఫర్ పాలసీకి ఆమోదం

యానాం: పుదుచ్చేరి ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న వైద్యసిబ్బంది ఇకపై మిగిలిన మూడు రీజియన్లైన యానాం, మాహే, కారైకల్‌కు బదిలీపై వెళ్లేలా రూపొందించిన నూతన ట్రాన్స్‌ఫర్ పాలసీకి ఎల్జీ కిరణ్‌బేడీ సోమవారం ఆమోదముద్ర వేశారు.

ENADU 11 AUG 2020

## యానాంలో కొనసాగుతున్న లాక్‌డౌన్

**యానాం:** కరోనా వ్యాప్తి నియంత్రణకు పుదుచ్చేరి ప్రభుత్వం యానాంలో అమలు చేస్తున్న మూడు రోజులు లాక్‌డౌన్ సోమవారం ప్రశాంతంగా కొనసాగింది. అన్ని కార్యాలయాలు, వ్యాపారసంస్థలు మూతపడ్డాయి. పోలీసులు ప్రధాన చెక్‌పోస్టులలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటుచేసి రాకపోకలు జరగకుండా నిరోధించారు. పూర్తి లాక్‌డౌన్ అమలుచేస్తున్నందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ముందుగానే తెలియజేసినా విధులకు వెళ్లాలంటూ చెక్‌పోస్టుల వద్ద పలువురు పోలీసులతో వాగ్వాదానికి దిగడం కనిపించింది. కరోనా నిబంధనలు అమలు చేశాక యానాంలో ఇంత వరకు 9,703 మందిపై జరిమానాలు విధించినట్లు ఎస్పీ ఆర్. భక్తవత్సలన్ తెలిపారు.



లాక్‌డౌన్‌తో జనసంచారం లేని ప్రధాన వీధులు

ANDHRA JYOTHI 11 AUG 2020

## యానాంలో కొనసాగుతున్న లాక్‌డౌన్

యానాం, ఆగస్టు 10: యానాంలో లాక్‌డౌన్ సోమవారం కూడా కొనసాగింది. మెడికల్ షాపులు మినహా మిగిలినవన్నీ మూతపడ్డాయి. బుధవారం ఉదయం ఆరు గంటల వరకు లాక్‌డౌన్ కొనసాగనుంది. యానాం ముఖద్వారం చెక్‌పోస్టుల వద్ద రాకపోకలు పూర్తిగా నిలిపివేశారు. పరిపాలనాధికారి శివరాజ్‌మీనా, ఎస్పీ భక్తవత్సలన్, సీఐ గూటం శివగణేష్ పరిస్థితిని పర్యవేక్షించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

### 6వేల లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

యానాం పరిధిలోని పలు లంకభూముల్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఆరు వేల లీటర్ల బెల్లపు ఊటను పోలీసులు ధ్వంసం చేశారు. యానాం ఎస్పీ భక్తవత్సలం ఆధ్వర్యంలో సీఐ గూటం శివగణేష్, కోస్టల్ ఎస్ఐ శేరు నూకరాజు మూడు రోజులు గోదావరి లంక భూముల్లో దాడులు నిర్వహించారు. సారా తయారు చేసినా, విక్రయించినా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

11 AUG 2020 VELUGU



యానాం, ఆగస్టు10(వెలుగు విలేకరి): నియోజకవర్గంలో కరోనా విజృంభించి పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 9 నుండి 11 వరకు మూడు రోజులు ప్రభుత్వ అధికారులు విధించిన లాక్‌డౌన్ రెండవ రోజు కూడా జరిగింది. .దీని ప్రభావంతో అత్యవసర సేవలు అయిన ఆసుపత్రులు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి. ఈ లాక్‌డౌన్ సంపూర్ణముగా సాగే విధంగా పోలీస్

# కొనసాగుతున్న లాక్ డౌన్




శాఖ ఎస్పీ భక్తవత్సలం ఆదేశాల మేరకు సీఐ శివ గణేష్ పర్యవేక్షణలో ఎస్సైలు సుబ్బరాజు ,ఆల్ఫన్స్ రాజు, నూకరాజు ,కనకారావు ఇతర పోలీసు సిబ్బంది బృందముతో చెక్ పోస్టులు ,ప్రధాన కూడళ్లలో నిఘా పెంచి ఎవరిని యానం ప్రాంతంలోకి ,రోడ్లపైకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మెడికల్ షాపులు మినహా మరి ఏ షాపులకు అనుమతి ఇవ్వకపోవడంతో యానాం రోడ్లు ,ముఖ్య కూడళ్ళు నిర్మానుష్యంగా మారాయి .నిబంధనలు అతిక్రమించి రోడ్లపైకి వచ్చే వారికి పోలీసులు వంద రూపాయలు రుసుము వేస్తూ చర్యలు తీసుకుంటున్నారు .బుధవారం, గురువారం లాక్ డౌన్ కు సడలింపు ఇచ్చి శుక్ర ,శని, ఆది మరో మూడు రోజులు లాక్ డౌన్



కొనసాగుతుందని అధికారులు అంటున్నారు. ఇప్పటికే బ్యాంకు సిబ్బందికి కరోనా సోకడంతో సగం మంది సిబ్బందితో బుధ ,గురు వారాలలో బ్యాంకు లావాదేవీలు జరుగుతాయి బ్యాంక్‌లలోని ఒక్కొక్కరిని అనుమతించి లావాదేవీలు జరపాలని బ్యాంక్ సిబ్బంది నిర్ణయం తీసుకోవడంతో ఖాతాదారులను ఏ విధంగా అదుపు చేస్తారనే అంశంపై పలువురు చర్చించుకుంటున్నారు.

# కరోనా రోగి మృతి

యానాం, ఆగస్టు10(వెలుగు విలేకరి): నియోజకవర్గంలోని ఉదయ కృష్ణ వంశీనగర్ ఆరవ వీధికి చెందిన తిప్పర్తి సుబ్బారావు 48 కరోనా మహమ్మారి కి సోమవారం మృతి చెందాడు .కోవిడ్ 19 ఆ ఏరియా టీం ,కుటుంబ సభ్యులు ఇచ్చిన వివరాల ప్రకారం ఈ నెల 6న ఆ ప్రాంతంలో సర్వే నిర్వహించి ఉండగా సుబ్బారావుకు అనారోగ్యంగా ఉండటంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని చెప్పడంతో ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కొరకు కాకినాడ తరలించారని కాకినాడ ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో కరోనా నిర్ధారణ పరీక్ష ,ప్రాథమిక వైద్యం అందించి అదే రోజు ఇంటికి పంపించారు అని అయితే కరోనా నిర్ధారణ పరీక్ష పాజిటివ్ గా వచ్చిందని తెలుసుకున్న సుబ్బారావు కుటుంబ సభ్యులు కోవిడ్ 19 ఏరియా టీంకి తెలపగా టీం రోగి ఇంటికి చేరుకొని చూసేసరికి ఊపిరి పీల్చుకో లేక అపస్మారక స్థితిలో ఉండటంతో ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు 45 నిమిషాలు ఫోన్ చేసామని వారు తెలిపారు. ఆసుపత్రికి తీసుకువెళ్లడంలో సిబ్బంది అలసత్వం కారణంగా మార్గమధ్యంలోనే చనిపోయినట్లుగా కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. సుబ్బారావుకి కరోనా సోకిన విషయం ముందుగా కుటుంబసభ్యులు తెలియచేయలేదని వైద్యసిబ్బంది చెబుతున్నారు.